మృతుడి కుటుంబానికి న్యాయం చేయండి

డిప్యూటీ తహసీల్దార్‌కు సీపీఐ వినతి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టులో సొరంగ మార్గంలో పనిచేస్తున్న కార్మికుడు మంగళవారం మృతి చెందాడు. మృతి చెందిన హన్సేన్ కుటుంబానికి 75 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి విశ్వ రూపాచారి బుధవారం స్థానిక డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. అతని కుటుంబానికి న్యాయం చేయాలని, కుటుంబాన్ని ఆదుకోవాలని సిపిఐ పార్టీ నాయకులు తెలియజేశారు. చట్ట విరుద్ధంగా కార్మికులతో పని చేయిస్తున్నారని, కార్మికులకు రక్షణ కల్పించాలని, తదితర డిమాండ్లతో డిప్యూటీ తహసీల్దార్‌కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

మూడు పొగాకు బేరన్లు దగ్ధం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండల పరిధిలోని మాచవరం గ్రామంలో ముగ్గురు రైతులకు చెందిన 3 పొగాకు బ్యారన్‌లు గురువారం దగ్ధమయ్యాయి. గ్రామానికి చెందిన రైతులు దండా అంజిరెడ్డి, వాకా అంజిరెడ్డి, వాకా శ్రీనివాసరెడ్డి, ఇనగంటి వెంకటేశ్వరరెడ్డిలకు చెందిన 3 బ్యారన్‌లు పక్క పక్కనే ఉండటంతో మధ్యలోని బ్యారన్‌లో మొద్దు గొట్టం పై కర్ర జారి పడటంతో మంటలు 3 బ్యారన్‌లుకు అంటుకొని సుమారు 18 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు బ్యారన్ యజమానులు తెలిపారు. ఒంగోలు నుండి వచ్చిన అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు.

శ్యాంప్రసాద్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డిలను గెలిపించండి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : గురువారం నల్లమడుగుల గ్రామంలో వైఎస్‌ఆర్‌సిపి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డిని మరియు టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నాయకులు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ప్రచారంలో పాల్గొన్నవారిలో మండల పార్టీ అధ్యక్షులు బోనగిరి వెంకటయ్య మరియు జిల్లా సంయుక్త కార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వర్‌రెడ్డి మరియు వైస్ ఎంపీపీ భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి, నల్లమడుగుల ఎంపిటీసి నారాయణరెడ్డి, సర్పంచ్ ఆంటోని, బోయమడుగుల సర్పంచ్ చిరంజీవి, ఖమ్మంపాడు సచివాలయ కన్వీనర్ మాధవ్, మండల యూత్ నాయకులు నాగేంద్ర, మండల యువజన విభాగం ప్రధాన కార్యదర్శి బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు మరియు వైయస్సార్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులు, ఉపాధ్యాయులపై వేధింపులు ఆపాలి

- సీపీఐ, సీపీఎం డిమాండ్
- స్థానిక సాగర్ లాడ్జి సెంటర్‌లో నిరసన

విశాలాంధ్ర-ఒంగోలు : ఉద్యోగులు ఉపాధ్యాయులపై ప్రభుత్వ వేధింపులు ఆపాలని, ఉద్యోగుల సమస్యలు తక్షణం పరిష్కరించాలని కోరుతూ సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో సాగర్‌లాడ్జి సెంటర్లో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి సీపీఐ ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి ఎస్ డి హనీఫ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు ఉపాధ్యాయులపై వేధింపులకు పాల్పడుతుంది. ప్రభుత్వం అనేకసార్లు ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపిన సమస్యల పరిష్కరించలేదు. అందుకనే ఉద్యోగులు 9,10 తేదీల్లో ప్రభుత్వానికి తెలుపుతున్న నిరసనకు మద్దతు తెలుపుతున్నారు. సిపిఎస్ రద్దు వారం రోజుల్లో పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. అమలు కాలేదు. సిపిఎస్ రద్దు చేయమని అడిగినా ఉద్యోగస్తులపై కేసులు నిర్బంధాలు ప్రయోగించడం జరిగింది. ప్రభుత్వానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు లేదన్నారు ప్రభుత్వం ఎమ్మెల్సీ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడుతూ ఎట్లైనా గెలవాలని అధికార దుర్వినియోగం చేస్తుందన్నారు ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు. సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పుటూరు ప్రకాష్ రావు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వ అక్రమాలను అరికట్టాలని ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని నిరుద్యోగులకు ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక డీఎస్సీ కూడా వేయలేదన్నారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించని ఈ ప్రభుత్వాన్ని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు ఎస్‌డి సర్దార్, కొత్తకోట వెంకటేశ్వర్లు, సూదనగుంట శ్రీనివాసరావు, సిహెచ్ ఆదినారాయణ, రామ్మూర్తి, సిద్దయ్య, వై రమేష్, కె లక్ష్మయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి, కొండా రెడ్డి, సిపిఎం నగర కార్యదర్శి జి రమేష్ నగర కమిటీ సభ్యులు ఎస్ డి హుస్సేన్ అత్తింటి, శ్రీనివాసులు, మహేష్, శ్రీరామ్ శ్రీనివాసరావు దారా వెంకటేశ్వర్లు ఐద్వా నగర కార్యదర్శి జి ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

టీడీపీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌ను గెలిపించండి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్ల ప్రచారంలో భాగంగా కంచర్ల శ్రీకాంత్‌ను గెలిపించాలని తెలుగుదేశం మండలపార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం పెద్ద గొల్లపల్లి, నారాయపల్లి, ఉమ్మనపల్లి,నందనవనం, పాపిరెడ్డిపల్లి గ్రామంలో ఇంటింటికి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సందర్భంగా ఓటర్లకు కరపత్రాలు అందజేసి ఈ నెల 13వ తారీఖున జరగనున్న తూర్పు రాయలసీమ గ్రాడ్యువేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్‌కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గాయం రామిరెడ్డి,దేవిరెడ్డి రాజా రామిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, మురహరి శ్రీను, చిన్న కోటయ్య, కావేటి శేషయ్య, కావేటి ప్రసన్న,బత్తుల రంగమోహన్ టీడీపీ నాయకులు, అభిమానులు, పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పామూరు : నిరుద్యోగ, ఉద్యోగుల సమస్యలపై శాసన మండలిలో నిర్భయంగా మాట్లాడగలిగిన డాక్టర్ కంచర్ల శ్రీకాంత్‌ను గెలిపించాలని టిడిపి ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం చేపట్టారు. గురువారం సాయంత్రం ఆకుల వీధి, దేవా లయం వీధులలో ఇంటింటా తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. డాక్టర్ శ్రీకాంత్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు ఇచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్స్‌ను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ టిడిపి కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగరాజు యాదవ్, పట్టణ తెలుగు అధ్యక్షులు పందిటి హరీష్, ఉప్పలపాటి హరిబాబు, గుంటుపల్లి శ్రీను, నరసింగ్ సాంబయ్య, మొబీనా మౌలాలి, పువ్వాడి వెంకటేశ్వర్లు (పెట్రోల్ బంక్) తదితరులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్ల సమస్యలపై ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : ఈ నెల 21న జరుగుతున్న ఆశ వర్కర్ల ధర్నాను జయప్రదం చేయాలని మండల కేంద్రంలోని గురువారం ప్రభుత్వ వైద్యధికారి డాక్టర్ ప్రతాప్‌రెడ్డికి ఆశా వర్కర్లు వినతిపత్రం అందజేశారు. ఆశ వర్కర్లు మాట్లాడుతూ పనిబారాన్ని తగ్గించి, ఆశ వర్కర్ల పైన వేధింపులు రాజకీయ నాయకుల కక్షలు, విధి నిర్వహణలో మరణించిన కుటుంబాలకు ప్రభుత్వ నియామకాలలో ప్రాధాన్యత కల్పించే విధంగా చట్టం చేయాలని, ఆశ వర్కర్లకు సెలవులు మంజూరు చేయాలని సచివాలయాల డ్యూటీలు ఆశ వర్కర్ల చేత చేయించరాదని పలు సమస్యల పైన ఒంగోలు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించడం జరుగుతుందని ఆశా వర్కర్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్గం యూనియన్ నాయకురాలు లక్ష్మీదేవి, చాముండేశ్వరి, ఎలిజిబెత్ రాణి, గురవమ్మ, మండలంలోని ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం విజయవంతం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తండ్రి ఎర్రంరెడ్డి చిన్న పోలిరెడ్డి వర్ధంతి సందర్భంగా మండలంలోని కోవిలంపాడు గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థానం సిమ్స్ సిబ్బంది క్యాన్సర్ స్కీనింగ్ టెస్ట్, రక్తదాన శిబిరం విజయవంతమైంది. కోవిలంపాడు సర్పంచి షేక్ ఖాదర్ బి బుజ్జి ఆధ్వర్యంలో టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ఆదేశాలతో గురువారం కోవిలంపాడు గ్రామంలో తిరుపతి సిమ్స్ హాస్పటల్ మెడికల్ క్యాంపు, జనరల్ క్యాంపు, రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి సోదరుడు వైవీ హనుమారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. అనంతరం వైవీ హనుమారెడ్డి రక్తదాన శిబిరం జనరల్ క్యాంపు శిబిరం, క్యాన్సర్ స్కీనింగ్ టెస్ట్ శిబిరాలను సందర్శించి సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు. ముందుగా వైవీ సుబ్బారెడ్డి తండ్రి చిన్న పోలిరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో 40 మంది రక్తదానం చేసిన వారికి వైవీ హనుమారెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్‌లు అందజేయడం జరిగింది. 100 మంది క్యాన్సర్ స్కీనింగ్ టెస్ట్ చేసిన సిబ్బందికి సిమ్స్ వైద్య సిబ్బందికి హనుమారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. హనుమారెడ్డి మాట్లాడుతూ తన తండ్రి విగ్రహం సీఎస్‌పురం మండలం కోవిలంపాడులో బుజ్జి బ్రదర్స్ ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. కోవిలంపాడు సర్పంచి షేక్ ఖాదర్‌బి బుజ్జికి ఎల్లప్పుడు తమ అండదండలుంటాయన్నారు. వైసీపీ నాయకులు భువనగిరి వెంకటయ్య, పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, భూమిరెడ్డి వెంకటరెడ్డి, బొట్ల చిరంజీవి, గోను చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, జాన్ బాబు, కోవిలంపాడు ఉప సర్పంచి టి బాబురావు, గనెంకుల నాగేంద్ర, ప్రభాకర్, నారాయణరెడ్డి, గౌష్ పాల్గొన్నారు.

రైతులు పంటలను కోల్పోయినా ఉత్పత్తి తగ్గలేదు : ఆర్ఎం కృష్ణశ్రీ

విశాలాంధ్ర-టంగుటూరు : మాండూస్ తుపానుతో రైతులు సాగు చేస్తున్న పొగాకు పంటలు పూర్తిగా తుడిచిపెట్టుకు పోయినప్పటికీ ఉత్పత్తి ఏ మాత్రం తగ్గలేదని గుంటూరు పొగాకు బోర్డు ఇన్చార్జి ప్రాంతీయ అధికారి కృష్ణ శ్రీ పేర్కొన్నారు. గురువారం స్థానిక కొండపి రోడ్డులోని పొగాకు వేలం కేంద్రంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి పొగాకు కొనుగోళ్ళను బోర్డు అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్ఎం కృష్ణశ్రీ మాట్లాడుతూ గత ఏడాది 66వేల హెక్టార్లలో పొగాకు సాగు కాగా ఈ ఏడాది 80 వేల హెక్టార్లలో రైతులు సాగు చేసినట్లు తెలిపారు. తుఫాను వల్ల పంటలు నష్టపోయినప్పటికీ రైతులు ఎంతో కష్టపడి మళ్ళీ కొత్తగా నారు తెచ్చి పొగాకును సాగు చేశారన్నారు. ఈ ప్రాంత రైతులు కొంత శనగ సాగును కూడా తగ్గించి పొగాకును సాగు చేశారని, ఆలస్యంగా సాగయినప్పటికీ పొగాకు నాణ్యత కూడా బాగా వచ్చిందని రైతులు పడిన కష్టానికి ఆమె కితాబునిచ్చారు. గురువారం జరిగిన వేలంలో బోర్డు పరిధిలోని తూమాడు గ్రామానికి చెందిన రైతులు 45 పొగాకు బేళ్లను బోర్డుకి తేగా బేళ్ళన్నింటినీ కిలో 200 రూపాయల ధరకే బయ్యర్లు కొనుగోలు చేయడం గమనార్హం. ఈ కార్యక్రమంలో గుంటూరు బోర్డు ఇన్చార్జి కార్యదర్శి, ఆక్షన్ మేనేజర్ దివి వేణుగోపాల్, టంగుటూరు బోర్డు వేలం నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు, బోర్డు ఫ్లోర్ కమిటీ రైతు సంఘం అధ్యక్షులు పోతుల నరసింహారావు, రైతు నాయకులు పమిడి వీరరాఘువయ్య, ఐటిసి లీఫ్ మేనేజర్ శివకుమార్, మార్కెటింగ్ మేనేజర్ ప్రవీణ్, బోర్డు సభ్యులు బోడపాటి బ్రహ్మయ్య, ఐటిసితో సహా 8 కంపెనీల ప్రతినిధులు, బోర్డు పరిధిలోని పొగాకు రైతులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఇంటర్మీడియట్ పరీక్షలు

- మౌలిక, భద్రత చర్యలు, చేపట్టాలి
- కలెక్టర్ దినేష్ కుమార్ వెల్లడి

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అవసరమైన మౌలిక, భద్రతాపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. ఈ పరీక్షల నిర్వహణపై గురువారం ఒంగోలులోని ఎ.కె.వి.కె. కాలేజీలో సుమారు 300 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, అదనపు చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్ మెంట్ ఆఫీసర్లు, కస్టోడియన్లు, స్క్వాడ్ సభ్యులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పరీక్షలు పారదర్శకంగా జరిగేలా చూడడంలో తమవంతు పాత్ర పోషించాలని వారికి చెప్పారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను పాటించడంలో ఉల్లంఘన జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఎలాంటి వివాదాలకు తావులేకుండా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఏమైనా. సందేహాలు వస్తే నివృత్తి చేయడానికి ఆర్.బి.ఓ. కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ సెంటర్ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ చెప్పారు. తనిఖీలకు వెళ్లినప్పుడు ఏయే అంశాలను పరిశీలించాలో ఫ్లైయింగ్ స్క్వాడ్ సిబ్బందికి స్పష్టమైన అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు కాపీయింగ్‌కు పాల్పడకుండా చూడడంలో ఇన్విజిలేటర్ల పాత్ర కీలకమన్నారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. పరీక్షలు జరిగే సమయంలో విరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్షల ఒత్తిడి, వేసవి తీవ్రత వలని విద్యార్థులకు ఎలాంటి అస్వస్థత కలిగినా తక్షణమే ప్రథమ చికిత్స చేసేలా ప్రతి పరీక్షా కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను పరీక్షా కేంద్రాలలో కల్పించాలని ఆదేశించారు. పరీక్షల వేళలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు అవసరమైన బస్సులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆర్.టి.సి. అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. కేంద్రాలలోకి విద్యార్థులను అనుమతించేటప్పుడు క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆయన అన్నారు.

అందుకోసం మహిళా పోలీసులను, ఆయా కాలేజీల సిబ్బందిని వినియోగించుకోవాలని సూచించారు. ఎలక్ట్రానిక్ పరికరాలను ఎట్టిపరిస్థితుల లోనూ పరీక్షా గదులలోకి విద్యార్థులు తీసుకురాకుండా చూడాలని ఆయన స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాలకు సమీపంలోని జెరాక్స్ షాపులను మూసివేయాలని, పరిసర ప్రాంతాలలో పోలీసు సెక్షన్ 144 అమలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆర్.ఐ.ఓ. సైమన్ విక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరట జరిగే ఇంటర్ పరీక్షలకు ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 95 పరీక్షా కేంద్రాలను గుర్తించామన్నారు.

రెండు సంవత్సరాలకు కలిపి జనరల్ మరియు ఒకేషనల్ విద్యార్థులు 58,945 మంది ఈ పరీక్షలకు హాజరవు తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్.జె.డి. టి.ఈ. (గుంటూరు) ఏ.వి. సుబ్బారావు, డి.వి.ఈఓఓ. ఎస్.వి.సుబ్బారావు (ప్రకాశం), కె.ఆంజనేయులు (బాపట్ల), డి.టి.సి. సభ్యులు పి.రమణారెడ్డి, కె.స్వరూపారాణి, ఎస్.వి.సత్య నారాయణ, పి.వి.ఆర్. విఠల్, హైపవర్ కమిటీ సభ్యులు కె.నాగేశ్వరరావు, డిస్ట్రిక్ట్ బట్టి సభ్యులు సిహెచ్. తారావాణి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ అప్రూవ్డ్ విల్లాగా 'సాయి విష్ణు విల్లాస్'

ఎస్‌బీఐ డీజీఎం దినేష్ గులాట

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ప్రకాశం జిల్లాలో మొట్టమొదటి సారిగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సాయి విష్ణు విల్లాస్ చతుర్వాటిక ప్రాజెక్టను అప్రూవ్డ్ విల్లా ప్రాజెక్ట్‌గా గుర్తిస్తున్నట్లు ఎస్‌బిఐ డీజీఎం దినేష్ గులాటి అన్నారు. ప్రాజెక్ట్ అప్రూవల్ సర్టిఫికెట్‌ను రవిశంకర్‌గ్రూప్ చైర్మన్ కంది రవిశంకర్‌కు అందజేశారు. చదలవాడలోని సాయి విష్ణు విల్లాస్‌లో జరిగిన కార్యక్రమంలో డిజిఎం దినేష్ గులాటి మాట్లాడుతూ హైదరాబాద్ లాంటి సిటీకి మించి ఈ ప్రాజెక్ట్ ఉందన్నారు. ఎస్‌బిఐ అప్రూవ్డ్ ప్రాజెక్ట్‌గా గుర్తించటం ద్వారా విల్లా కొనుగోలు చేసిన వారికి 24 గంటల్లోనే లోను అప్రూవల్ చేయటం జరుగుతుందని తెలిపారు. మంచి ప్రాజెక్టను ప్రకాశం జిల్లాలో శ్రీకారం చుట్టిన రవిశంకర్ గ్రూప్ చైర్మన్ కంది రవిశంకర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ సాయినాథ్, డైరెక్టర్స్ విష్ణు మోహన్, విజయసాయిలను అభినందించారు. కంది రవిశంకర్ మాట్లాడుతూ ఒంగోలుకు కార్పొరేట్ సంస్థ అయిన జోయాలుక్కాస్‌ను పరిచయటమే కాకుండా, రవిప్రియామాల్‌ను నిర్మించి అనేక కార్పొరేట్ సంస్థలు రావటానికి కృషిచేసినట్లు తెలిపారు. దీనిలో భాగంగానే చదలవాడలో గేటెడ్ విల్లాస్‌కు శ్రీకారం చుట్టామన్నారు. మొదటి విడతగా 150 విల్లాస్ నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు.

మూడు సంవత్సరాల కిందట ప్రాజెక్ట్ ప్రారంభించిన ప్పుడు ప్రకటించిన అభివృద్ధి పనులు 80 శాతం వరకు పూర్తిచేసినట్లు తెలిపారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా హెలిప్యాడ్‌ను నిర్మాణం చేపట్టామన్నారు. ఇప్పటికి 23 సార్లు ఇక్కడ హెలికాప్టర్ వచ్చి వెళ్లినట్లు తెలిపారు. ముఖ్యంగా కరోనా లాంటి పరిస్థితులు ఏర్పడిన సందర్భంలో ప్రశాంతతకు గ్రీనరీకి పెద్ద పీట వేస్తూ విల్లాస్ నిర్మాణం చేస్తున్నామన్నారు. ఇప్పటికే నమూనా విల్లాను కూడా నిర్మించటం జరిగిందని కొనుగోలు దారులు దానిని చూసి నాణ్యతను ప్రశంసిస్తున్నారని తెలిపారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాయినాథ్ మాట్లాడుతూ హైదరాబాద్ సిటీకి తీసిపోని విధంగా ప్రాజెక్ట్ నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. గ్రీనరికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. డైరక్టర్ విష్ణు మోహన్ మాట్లాడుతూ 500 రకాల మొక్కలను నాటి వాటిని సంరక్షిస్తున్నట్లు తెలిపారు. అలానే లైటింగ్, ఇంటీరియల్ డెకరేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు తెలిపారు. మా కుటుంబం ఇక్కడ ఉండేందుకు తాము కూడా సొంత ఇంటిని నిర్మించుకుంటున్నాం కనుక అన్ని సౌకర్యాలు విల్లా కొనుగోలు చేసిన వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చెప్పిన విధంగా చేస్తున్నట్లు తెలిపారు. లండన్‌లో ఆర్కిటెక్ పూర్తిచేసిన రవిశంకర్ కోడలు విజయసాయి ఆకర్షణీయమైన ఇంటీరియల్ డెకరేషన్ చేసినట్లు తెలిపారు. జోయలుక్కాస్ చైర్మన్ కూడా సాయి విష్ణువిల్లాస్ ఆర్కిటెక్‌ను చూసి వారి ఇంటి నిర్మాణానికి కూడా ఆర్కిటెక్ట్‌గా విజయసాయిని ఆహ్వానించినట్లు తెలిపారు. సాయివిష్ణు విల్లాస్‌లో రెండు విల్లాలు కొనుగోలు చేసిన కొల్లా మధు మాట్లాడుతూ కంది రవిశంకర్ కమిట్‌మెంట్, చిత్తశుద్ధి చెప్పింది చేసే విధానం తనకు నచ్చి రెండవ విల్లాను కూడా కొనుగోలు చేసినట్లు తెలిపారు. సమావేశంలో కందుకూరు ఎస్‌బిఐ ఆర్.ఎం. శ్రీకాంత్, ఒంగోలు ఆర్.ఎం. సుబ్రహ్మణ్యం, ఆర్.ఎ.సి.పి.సి. ఏజిఎం పి.టి.వెంకట్రావు పాల్గొని మాట్లాడారు. డిజిఎం తోపాటు ఎస్‌బిఐ అధికారులను కంది రవిశంకర్ సత్కరించారు.

గర్భిణీలకు భోజన సదుపాయం

గర్భిణీలకు భోజనం అందిస్తున్న లైన్స్ క్లబ్ సభ్యులు

విశాలాంధ్ర-కురిచేడు : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు మధ్యాహ్న భోజనము కురిచేడు లైన్స్ క్లబ్ సభ్యులు ఆధ్వర్యంలో భోజన సదుపాయం కల్పించడం జరిగింది. లైన్స్ క్లబ్ సభ్యులు హాజరై సహాయ సహకారాలు అందించారు. కురిచేడు గ్రామం పాకనాటి రెడ్ల బజారుకు చెందిన ఇందూరు వెంకటేశ్వరరెడ్డి కుమారుడు నర్సిరెడ్డి లక్ష్మీ సౌజన్య గురువారం రాత్రి వివాహము జరుగుతున్న సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం భోజన సదుపాయం సుమారు 250 మందికి కల్పించారు. కురిచేడు ప్రాథమిక వైద్య శాల యందు ప్రతి నెల 9వ తేదీన జరుగు గర్భిణీ స్త్రీలకు పరీక్షలు నిర్వహిస్తుంటారు. వీరికి బీపీ షుగర్ స్కానింగ్ పరీక్షలు నిర్వహిస్తుంటారని వారు ఎంతో సుదీర్ఘ ప్రాంతాల నుండి వస్తూ ఉంటారని వారికి మధ్యాహ్న భోజనము ఇబ్బందులు పడుతున్నట్లు లైన్స్ క్లబ్ వారు గుర్తించి ప్రతి నెల దాతల సహాయంతో భోజనం వసతి ఏర్పాటు చేయడం జరుగుతుంది. లైన్స్ క్లబ్ అధ్యక్షులు జేబీ రామారావు, కార్యదర్శి పోలేపల్లి అనంత వెంకట లక్ష్మీనారాయణ, డైరెక్టర్లు ఎలిశెట్టి రంగ నాయకులు, ఇందూరి వెంకట నర్సిరెడ్డి, రమణరావు, సూర్య గుప్తా, తల్లం సుబ్రహ్మణ్యం, మూలే ఓబుల్‌రెడ్డి, డాక్టర్ సుధారాణి, పీహెచ్ఎస్ ఆశా కార్యకర్తలు అటెండర్ కే.రమేష్ పాల్గొన్నారు.

పొగాకు అపహరణపై కేసు నమోదు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని పసుపుగల్లు గ్రామానికి చెందిన ఓలేటి పేతురుకు చెందిన పొగాకు పొలంలో పురికొస తాడులతో కట్టి ఎండబెట్టిన బర్లీ పొగాకు అపహరణపై కేసు నమోదు చేసినట్లు ముండ్లమూరు ఎస్సై ఎల్ సంపత్ కుమార్ గురువారం తెలిపారు. వలేటి పేతురుకు చెందిన పొలంలో గుర్తు తెలియని వ్యక్తులు పొలంలో ఎండబెట్టిన పొగాకు తాడులను ఆపరించుకు వెళ్లారు. సుమారు 90 తాడులు (9 క్వింటాళ్లు) పొగాకు అపరించుకుని వెళ్లారు. దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్లో గురువారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పాస్టర్లు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి

ఏపీజీబీ మేనేజర్ వాసు

పాస్టర్లకు బ్యాగులు అందిస్తున్న బ్యాంక్ మేనేజర్

విశాలాంధ్ర-కొనకనమిట్ల : నవజీవన ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ద్వారా చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో పాస్టర్లు భాగస్వాములు కావాలని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ వాసు అన్నారు. గురువారం మండల కేంద్రమైన కొనకనమిట్లలోని షారోన్ బాప్టిస్ట్ చర్చి ఆవరణలో పాస్టర్లకు బ్యాగుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సొసైటీ ద్వారా పేదవారికి సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని కొనియాడారు. నవజీవన ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు గొంజి విజయలక్ష్మి మాట్లాడుతూ మా సొసైటీ ద్వారా పేద విద్యార్థులకు విద్యా వైద్యం కొరకు పేద రైతులకు ఆర్థిక సహాయ సహకారాలు అందించడం ఆర్థికంగా వెనుకబడిన పేద ప్రజలకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పాస్టర్లు నిబద్ధతగా పనిచేయాలని సూచించారు. సొసైటీ సెక్రెటరీ చింతగుంట్ల యోబు, కోశాధికారి కోలా రవికుమార్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సొసైటీ అధ్యక్షురాలు గొంజి విజయలక్ష్మి ఆధ్వర్యంలో పలువురు పాస్టర్లకు ఉచితంగా బ్యాగులు పంపిణీ చేశారు.

శ్యాంప్రసాద్‌రెడ్డిని గెలిపించాలి

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్‌రెడ్డి

విశాలాంధ్ర-టంగుటూరు : మండల కేంద్రమైన టంగుటూరులోని ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేర్నాటి శ్యాం ప్రసాద్‌రెడ్డి గెలిపించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా టంగుటూరులో ఎమ్మెల్సీ ఓటింగ్ సభ్యులతో సమావేశంలో మాట్లాడారు. కొండేపి నియోజకవర్గ ఇన్చార్జి వరికూటి అశోక్‌బాబు మాట్లాడుతూ జగన్మో హన్‌రెడ్డిని ముఖ్య మంత్రిగా చూడాలని నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగరవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పువ్వాడి టవర్ శంకుస్థాపనలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

విశాలాంధ్ర-పామూరు : స్థానిక నెల్లూరు రోడ్డులో హెచ్‌పి పెట్రోల్ బంక్ వెనకవైపున పువ్వాడి వెంకటేశ్వర్లు (పెట్రోల్ బంక్) నూతనంగా నిర్మిస్తున్న అపార్ట్మెంట్‌కు గురువారం భూమి పూజ జరిగింది. కనిగిరి మాజీ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి భూమి పూజలో పాల్గొని అపార్ట్మెంట్ నిర్మాణ పనులు దిగ్విజయంగా పూర్తి చేసుకుని వ్యాపారభివృద్ధి చెందాలని వెంకటేశ్వర్లును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, మాజీ సింగల్ విండో అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగరాజు యాదవ్, దోలా శేషాద్రి, ఉప్పలపాటి హరిబాబు, గుంటుపల్లి శ్రీనివాసులు, షేక్ కాజా రహమతుల్లా తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థికసాయం అందజేత

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని సర్వేరెడ్డిపల్లె గ్రామానికి చెందిన సుబ్బయ్య రహదారి ప్రమాదంలో తీవ్ర గాయాలు కావటం ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని సుబ్బయ్య శ్రేయోభిలాషుల ద్వారా తెలుసుకుని నగదు అందించిన ప్రతి దాతకు కుటుంబ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రూ.3,23,002 నగదును ఒంగోలు లోని సంఘమిత్ర వైద్యశాలకు వెళ్లి మైలగాని వెంకట సత్యం వారి టీం సభ్యులు, మొర్రి రమణ, దుగ్గాని సాంబుడు, గోళం గంగరాజు, దూదేకుల దస్తగిరి, ముత్యాల వెంకటరెడ్డిలు మైలగాని వెంకట సుబ్బయ్య, మైలగాని రాజ్యలక్ష్మికి చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ప్రతి దాతకు పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.

వివాహానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కొమరోలు : గిద్దలూరుకు చెందిన ఫాతిమా స్వచ్ఛంద సేవా సంస్థ వారు కొమరోలు మండలం దద్దవాడ పంచాయతీలోని గుండ్రెడ్డిపల్లె గ్రామస్తులు జీవనదారం కోసం గిద్దలూరు పట్టణంలోని నల్లబండ బజార్‌లో నివాసం ఉంటూ వ్యాపారం చేసుకుంటూ జీవనం గడుపుతున్న నిరుపేదలైన పాలుదారి నాగూర్ బి మొదటి కుమార్తె పాలుదారి షరీఫాకు ఈమధ్యే ఈ అమ్మాయికి మహబూబ్ బాషతో వివాహం కుదిరినది. ఈ వివాహానికి వారికి తగిన ఆర్థిక స్తోమత లేక ఆ కుటుంబం వారు ఫాతిమా స్వచ్ఛంద సేవా సంస్థకు విన్నవించుకున్నారు. సంస్థ అధ్యక్షులు నంద్యాల ఖాసింవలి (టీచర్) తక్షణమే స్పందించి గ్రూపు సభ్యుల సహకారంతో ఫాతిమా ట్రస్ట్ ద్వారా 12వ సారి 40,000 వేల రూపాయలు గురువారం నీఖా సందర్భంగా అమ్మాయి ఇంటికి వెళ్లి స్వయంగా ఇవ్వడ మైనది. పేదలకు అండగా ఉండి ఆపదలో తోడుంటూ తగిన చేయూతను అందిస్తామని తెలియజేశారు. ప్రతి ఒక్కరు కూడా మానవత్వంతో ఆలోచించి పేదవారికి సహాయం చేయాలన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-పెద్దారవీడు : పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దారవీడు గ్రామంలో ఇంటింటికి వెళ్లి మొదటి ప్రాధాన్యత ఓటు బిజెపి అభ్యర్థి అయిన సన్నారెడ్డి దయాకర్‌రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, విద్యావంతులు అయిన పట్టభద్రులు అందరూ కూడా మన దేశానికి మోడీ చేస్తున్న సేవ మరియు కార్యక్రమాలు అన్నీ కూడా చూసి ఆలోచించి బిజెపి పార్టీకి అవకాశం కల్పించాలని ఎన్నికల ప్రచారంలో పట్టబద్ధులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ జనతా యువమోర్చా కార్యదర్శి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

భూసేకరణను ఈ నెలాఖరులోపు పూర్తిచేయాలి

కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : జిల్లా గుండా వెళ్తున్న బెంగళూరు - కడప - విజయవాడ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం కోసం అవసరమైన భూసేకరణను ఈ నెలాఖరులోపు పూర్తిచేయాలని రాష్ట్ర రోడ్లు- భవనాల శాఖ కార్యదర్శి పి.ఎస్.ప్రద్యుమ్న చెప్పారు. గురు వారం జిల్లాకు వచ్చిన ఆయన ఈ విషయంపై సంబంధిత అధి కారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. భూ సేకరణ పురోగతిని కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ ఈ సందర్భంగా ఆయ నకు వివరించారు. కాగా, మిగిలిన ప్రక్రియను కూడా ఈ నెలాఖరులోపు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ప్రద్యుమ్న సూచించారు. 2025 అక్టోబర్ నాటికి ఈ రహదారిని వినియోగంలోకి తేవాలన్నది ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ దృష్ట్యా అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా జాతీయ రహదారి నెంబర్-765 లో మిగిలిన భూసేకరణ కూడా త్వరగా పూర్తిచేయాలని ప్రద్యుమ్న చెప్పారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిషోర్, ఆర్.అండ్.బి ఎస్.ఈ విజయరత్నం, ఒంగోలు ఆర్డిఓ విశ్వేశ్వరరావు, ఆర్టిసి రీజినల్ మేనేజర్ సుధాకర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఉమాదేవి, జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఉద్యమ నేతలను గెలిపించండి

విశాలాంధ్ర-పామూరు : తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ పట్టభద్రుల నియోజకవర్గాలకు ఈ నెల 13వ తేదీ జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో పిడిఎఫ్ తరఫున పోటీ చేస్తున్న ఉద్యమ నేతలను గెలిపించాలని ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు పోతల ప్రభాకర్ ఓటర్స్‌ను కలసి అభ్యర్థించారు. స్థానిక గ్రామ సచివాలయాలు, బ్యాంకులు, తహ సీల్దార్ కార్యాలయం, మండల పరిషత్, వెలుగు, ఉపాధి హామీ తదితర ప్రభుత్వ కార్యాలయాలు తిరిగి పిడిఎఫ్ అభ్యర్థులు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పోక్కిరెడ్డి బాబురెడ్డి, పట్టుబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వర రెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటును ఇచ్చి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆయన మాట్లాడుతూ శాసనమండలిలో ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగ కార్మిక రంగ సమస్యలపై శాసన మండలిలో మాట్లాడగలిగిన శక్తి కేవలం పిడిఎఫ్ అభ్యర్థులకే ఉంటుందని అలాంటి ఉద్యమ నేపథ్యం గల బాబు రెడ్డి, మీగడ వెంకటేశ్వర్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి, శాసనమండలిలోకి పంపించాలని పట్టభద్రులను కోరారు. సమస్యలపై ఏనాడు స్పందించని ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసి నోట్ల కట్టలతో గెలవాలని ప్రయత్నిస్తున్న వారిని ఓడించి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిఐటియు నాయకులు కే. మాల్యాద్రి, అల్లా బక్షు పాల్గొన్నారు.

బెల్లం తయారీపై మక్కువ చూపండి

బెల్లం తయారీ క్రషర్‌ను పరిశీలిస్తున్న ఏవో

విశాలాంధ్ర-తాళ్లూరు : నాణ్యత ప్రమాణాలు కలిగిన బెల్లంకు కేరాఫ్ నాగంబొట్లవారిపాలెం బెల్లం అని మండల వ్యవసాయ అధికారి బి ప్రసాద్‌రావు అన్నారు. మండలంలోని నాగంబొట్లవారిపాలెం గ్రామంలో గురువారం క్షేత్ర పర్యటన సందర్భంగా ఆయన బెల్లం తయారీ క్రషర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్లం తయారీకి ఉపయోగించే ముడి సరుకు చెరకు ఎటువంటి ప్రతికూల వాతావరణం లోనైనా సక్రమంగా పండి ఎంతో కొంత దిగుబడినిస్తుందని ఆయన అన్నారు. గతంలో తాళ్లూరు మండలంలో 28 బెల్లం తయారీ కస్టర్లు ఉండేవని, నేడు 7 క్రషర్లు మాత్రమే ఉపయోగంలో ఉన్నాయని ఆయన తెలిపారు. 150 ఎకరాల విస్తీర్ణంలో చెరుకు పంటను పండిస్తున్నారని, ఒక్కొక్క క్రషర్‌కు సరిపడా చెరకు 20 నుండి 25 ఎకరాల వరకు సరిపోతుందని ఆయన తెలిపారు. 15 మంది చెరకు కోతకు, 15 మంది బెల్లం తయారీకి కూలీలు అవసరం అవుతారని ఒక ఎకరాకు 50 నుండి 60 వేల వరకు ఖర్చు అవుతుందని దీనివల్ల లభించిన బెల్లం నుండి1 లక్ష 30 వేల రూపాయల వరకు ఆదాయం లభిస్తుందని ఆయన తెలిపారు. బెల్లం తయారు చేయడానికి ఇక్కడి రైతులు రాజమండ్రి, కొవ్వూరు నుండి కూలీలను తీసుకురావాల్సి వస్తుందని ఆయన తెలిపారు. జిల్లాలో మొత్తం మీద నాగంబొట్లవారిపాలెం బెల్లానికి మంచి గిరాకీ ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు డి.శ్రీను, ఆదర్శ రైతు కైపు నాగిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

పెద్దల సభకు పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి పోటీ సిగ్గు చేటు

- టీడీపీ నేతల విమర్శ

విశాలాంధ్ర-ఒంగోలు : నకిలీ మద్యం కేసులో 9 మంది నిరు పేదల మరణానికి కారణమైన చీఫ్ లిక్కర్ డాన్ పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజక వర్గానికి వైయస్సార్సీపి అభ్యర్థిగా పోటీ చేయడం సిగ్గుచేటని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శులు కనపర్తి శ్రీనివాసరావు మరియు మద్దిరాల మ్యాని విమర్శించారు. పార్టీ ఇన్చార్జి దామచర్ల జనార్దన్ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 2014 సంవత్సరం అసెంబ్లీ ఎన్నికల్లో నెల్లూరు జిల్లా మొత్తానికి చెన్నై నుండి కల్తీ మద్యం తెప్పించి, వైసీపీ తరఫున పంపిణీ చేసి నిరుపేదల మరణానికి కారణమైన శ్యాం ప్రసాద్‌రెడ్డిని నిరుద్యోగులు, ఉద్యోగులు, మేధావులు అందరు కలిసి ఓడించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. హత్యలు చేసేవారు, నకిలీ మద్యం అమ్మేవారు, స్మగ్లర్లు పెద్దల సభకు పోటీ చేయడం అత్యంత దుర్మార్గమని అన్నారు. జగన్‌రెడ్డి ఇలాంటి క్రిమినల్స్ అందరినీ అసెంబ్లీకి, శాసనమండలికి పంపి సభల ప్రతిష్టను దిగజార్చటం బాధాకరమని అన్నారు. ఇలాంటి లిక్కర్ డాన్లను శాసన మండలికి పంపితే ప్రజల భవిష్యత్తు ఏమిటని వారు ప్రశ్నించారు. విజ్ఞులైన తూర్పు రాయలసీమ పట్టభద్రులు వైసీపీ లిక్కర్ డాన్ ని ఓడించి, విద్యావంతుడైన టీడీపీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌ని పెద్ద మెజారిటీతో గెలిపించ వలసినదిగా కోరారు. త్వరలో పేర్నాటి శ్యాం ప్రసాద్‌రెడ్డి క్రిమినల్ చరిత్ర సంతా పూర్తి వివరాలతో బయటపెడతామని కనపర్తి, మ్యాని తెలియజేశారు.

వివాహ వేడుకల్లో ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని బృందావనం కాలనీలో మాజీ కౌన్సిలర్ కీ.శే. అగోలు వెంకటేశ్వర్లు శ్రీమతి ఉమాదేవిల కుమారుడు రాకేష్ మరియు తేజశ్వినిలకు జరిగిన వివాహ కార్యక్రమానికి గిద్దలూరు టిడిపి ఇన్చార్జ్ ముత్తుము అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు పలువురు పట్టణ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

మహిళల పాత్ర కీలకం

విశాలాంధ్ర - శింగరాయకొండ : నేటి సమాజంలో మహిళలు కీలకంగా మారుతున్నారని, వారి ప్రాధాన్యతను ఎవ్వరూ తగ్గించలేరని జెఎన్‌టియు కాకినాడ కంప్యూటర్ సైన్స్ డిపార్ట్‌మెంట్ హెడ్ డాక్టర్ కె అరుణ అన్నారు. శింగరాయకొండలోని మలినేని కళాశాలలో జరిగిన మహిళా దినోత్సవవేడుకలలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కాలేజీ సిబ్బంది డాక్టర్ మూర్తి, డాక్టర్ శ్రీనివాసరావు తదితరుల ఆధ్వర్యంలో ఈకార్యక్రమం జరిగింది.

కొత్తపాలెంలో పర్యటించిన మద్దిశెట్టి

విశాలాంధ్ర-తాళ్లూరు : దర్శి శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరులు తాళ్లూరు మండల వైసిపి ఇన్చార్జ్ మద్దిశెట్టి రవీంద్ర గురువారం మండల కేంద్రమైన తాళ్లూరు పంచాయతీ పరిధిలోని కొత్తపాలెం గ్రామంలో పర్యటించారు. ఆయన గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కోట శ్రీనివాస్‌రెడ్డి కుమార్తె ఓణీల బహుకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారికి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం గ్రామంలోని వైసిపి నాయకులు కార్యకర్తలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మారం వెంకటరెడ్డి, రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ మూలం రెడ్డి అంజలి ప్రసాద్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఐ వెంకటేశ్వర రెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ ఐ వేణుగోపాల్ రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ యాడిక శ్రీనివాసరెడ్డి, బెల్లంకొండ వారి పాలెం సర్పంచ్ పి సుమలత శ్రీకాంత్ రెడ్డి ,మల్కాపురం సర్పంచ్ ఎస్.కె కాలేషావలి, దర్శి మున్సిపల్ కౌన్సిలర్ వి.సీ .రెడ్డి, గుంటి గంగ దేవాలయ ట్రస్ట్ కమిటీ చైర్మన్ కటకం శెట్టి శ్రీనివాసరావు, మండల ఎస్సీ నాయకులు దేవదానం, మండల వైసిపి యూత్ నాయకులు విష్ణు, మాజీ జెడ్పిటిసి లోకిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కొత్తపాలెం వైసిపి నాయకులు నాగార్జునరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బాబు కుయుక్తులు నమ్మరు

- ఎమ్మెల్యే బాలినేని ధ్వజం

విశాలాంధ్ర - ఒంగోలు : నలభై సంవత్సరాలు ఇండస్ట్రీ అని చెప్పుకొనే చంద్రబాబు పొత్తు లేనిదే ఒంటరిగా ఎన్నికలకు రాలేదని, అటువంటి పొత్తుల బాబును నేడు ప్రజలు నమ్మటం లేదని పార్టీ రీజనల్ కోఆర్డినేటర్, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఒంగోలులో గురువారం బాలినేని స్వగృహంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. బాలినేని మాట్లాడుతూ జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోతాడని తెలిసి దొంగ ఓట్ల డ్రామా తెరమీదకు తెచ్చాడని ఏద్దేవ చేశారు. ఓటర్ల నమోదు సమయంలో ఎన్నికల కమీషన్ అర్హత లేని ఓటర్లను తొలగించ్చారని, పారదర్శకంగా పనిచేశారని పేర్కొన్నారు. 14సంత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి ఓటర్ల నమోదు, తొలగింపుల సమయంలో మౌనంగా ఉండి నేడు దొంగ ఓట్లు అని అని పస లేని ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. నేడు చంద్రబాబు కుయుక్తులు ప్రజలు నమ్మటం లేదన్నారు. ఒంటరిగా పోటీచేసే ధైర్యం బాబుకు

లేదని ధ్వజమెత్తారు. బాబు విషపు ప్రచారాన్ని తమ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు తిప్పికొడుతున్నారని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి విజన్ పట్టభద్రులు, ఉపాధ్యాయులు అర్థం చేసుకున్నారని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన సమ్మిట్ విజయవంతం కావడంతో చంద్రబాబు మతిభ్రమించి ఏదేదో మాట్లాడుతున్నాడని, అతని పిచ్చి ప్రేలాపనలు ఓటర్లు నమ్మేస్థితిలో లేరన్నారు. జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి బలపరిచిన అభ్యర్థులు శ్యాం ప్రసాదరెడ్డి, చంద్రశేఖరరెడ్డి విజయడంకా మోగిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

నులిపురుగుల దినోత్సవం విజయవంతం చేయండి

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఈ నెల 14న జరిగే జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం విజయ వంతం చేయాలని వైద్యాధికారిని వి.జ్యోతి, వైద్యాధికారి బి.మధు శంకర్ అన్నారు. స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం మండల అధికారులతో సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఒంగోలు గైనకాలజిస్ట్ కే ప్రతిమ హాజరైనారు. ప్రతి స్కూలు, అంగన్వాడీ కేంద్రం నందు నులిపురుగుల మాత్రలైనా ఆల్బెండజోల్ పంపిణీ చేయా లన్నారు. మార్చి 14న జరుగు జాతీయ నులిపురుగుల దినోత్సవం కార్యక్రమాన్ని ప్రతి స్కూలు అంగన్వాడి కేంద్రంలో ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు పిల్లలకు మధ్యాహ్నం భోజనం అనంతరం ఆల్బెండజోల్ మాత్రలను చప్పరించే విధంగా విద్యార్థులకు అందించా లన్నారు. మండల పరిషత్ ఏవో బి రామాంజనేయులు, ఎంఈఓ జి చంద్రమోహన్, సి హెచ్ ఓ నారాయణరావు, హెచ్ వి కన్యాకుమారి, అంగనవాడి సూపర్వైజర్లు డి హేమలత, ఆర్ నాగమణి, ఆరోగ్య సిబ్బంది ప్రసాద్, యుగంధర్, నాగార్జున, ప్రభుదాస్, సురేంద్ర సాగర్, స్మైలీ, దిలీప్ పాల్గొన్నారు.

అరుణోదయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

- పాల్గొన్న టీడీపీ ఇన్‌చార్జ్ ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని, శివాజీ లాడ్జి పక్కన ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ అగస్య నూతనంగా ఏర్పాటు చేసిన అరుణోదయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై హాస్పిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియచేశారు. వారితో పాటు పట్టణ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

గంగవరంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-తాళ్లూరు : మండల సచివాలయాల కన్వీనర్ యాడిక శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో దర్శి శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ ప్రతినిధులుగా గంగవరం నాయకులతో కలసి గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగవరం గ్రామంలో ఎమ్మెల్సీ పట్టభద్రు లుగా ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఓటర్ ఇంటింటికి తిరిగి పాంప్లెట్లు పంచి విద్యారంగ అభివృద్ధికి, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో తూర్పు రాయలసీమ నియోజకవర్గ పట్టబద్రుల అభ్యర్థిగా పోటీ చేయుచున్న పేర్నేటి శ్యాం ప్రసాద్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వై కాశిరెడ్డి, ప్రకాశం జిల్లా వైసీపీ యూత్ ప్రధాన కార్యదర్శి భీమిరెడ్డి నాగమల్లేశ్వర్‌రెడ్డి, గ్రామ వైసిపి కన్వీనర్ గువ్వల తిరుపతిరెడ్డి, గుంటి గంగ దేవాలయ ట్రస్ట్ కమిటీ చైర్మన్ కటకం శెట్టి శ్రీనివాసరావు, ప్రకాశం జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ లతీఫ్, వైసిపి నాయకులు తూము రవికుమార్, వై మధు, గుద్దేటి రామిరెడ్డి పాల్గొన్నారు.

బండలాగుడు పోటీలు ప్రారంభించిన మాజీ ఎంపీపీ

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలం నరవ గ్రామంలో శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి తిరుణాల సందర్భంగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలను గురువారం నియోజకవర్గ వైసీపీ నాయకులు, మాజీ ఎంపీపీ కడప వంశిధర్ రెడ్డి ప్రారంభించారు. న్యూ కేటగిరి బండలాగుడు పోటీలకి మొదటి బహుమతి రూ.50 వేలు విరాళం ఇచ్చారు. అనంతరం మాజీ ఎంపీపీ కడప వంశిధర్‌రెడ్డిని కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

ఎస్ఐని సన్మానిస్తున్న పోలీసు సిబ్బంది

కరస్పాండెంట్ గీతారాణిని సన్మానిస్తున్న దృశ్యం

విశాలాంధ్ర - శింగరాయకొండ : అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని పలు కార్యాలయాల్లో వేడుకలు ఘనంగా జరిగాయి. శింగరాయకొండ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఫిరోజాఫాతిమాను, మహిళా కానిస్టేబుళ్ళను పోలీసు సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఎఎస్ఐ మహ బూబ్‌భాషా, మొహిద్దీన్, మహబూబ్‌బేగ్‌లు సన్మానించి సత్కరించారు. ఈకార్యక్రమంలో పోలీసు సిబ్బంది భాస్కర లింగం, షాకీర్‌భాషా,రమణయ్య, శ్రీహరి పాల్గొన్నారు.

పీఎస్‌సీఏ కళాశాలలో...

మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాల కరస్పాండెంట్ గీతారాణిని సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా గీతారాణి మాట్లాడుతూ నేటి సమాజం మహిళను భిన్నంగా చూడటం లేదని, ఏస్థాయికి కావాలన్నా మహిళ వెళ్ళగలిగే పరిస్థితులు ఉన్నాయన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, లెక్చరర్లు ప్రసాదరావు, స్వప్న పల్లవి అరుణ, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

సుందర్‌నగర్‌లో... సుందర్‌నగర్‌లో జరిగిన కార్య క్రమంలో స్వాంతన సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శింగరాయకొండ సర్పంచ్ తాటిపర్తివనజను ఘనంగా సన్మానించారు. మహిళలు రాజకీయాల్లో రాణిం చడం ముదావహం అన్నారు. ఈకార్యక్రమంలో సంస్థ డైరక్టర్ ఆర్ జయకుమార్, డొక్కా కిషోర్, జాన్‌కిషోర్ ప్రణయ్ కుమార్‌లు సర్పంచ్‌ను సన్మానించిన వారిలో ఉన్నారు.

మహిళా వర్కర్‌లకు చీరల పంపిణీ

మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని శింగరాయకొండ పంచాయతీలోని మహిళా శానిటరీ వర్కర్‌లకు సర్పంచ్ తాటిపర్తి వనజ పంపిణీ చేశారు. స్వచ్ఛత పక్వాడా కార్యక్రమంలో చిత్తశుద్ధితో పనిచేస్తున్న మహిళా వర్కర్‌లను ఆమె అభినందించారు. చీరెలతో పాటు కొబ్బరి నూనె కూడా పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ వనజకు పంచాయతీ కార్యాలయంలో సన్మానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శరత్‌కుమార్, గుమాస్తా శైలజ, బిల్‌కలెక్టర్ రామయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని దొడ్డి చింతల గ్రామంలో గురువారం సందూరి ఏడుకొండల కుమార్తె వెంకట సాయి లక్ష్మి వివాహ వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, మరియు గాయం రామిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, దేవిరెడ్డి రాజా రామిరెడ్డి, కాటేపల్లి ఆవులయ్య, రాంబాబులు కలసి పెళ్లి కుమార్తె లక్ష్మిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

మద్యం తాగిన వాహనదారుడికి ఐదు రోజులు జైలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మద్యం తాగిన వాహన దారుడికి ఐదు రోజులు జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ ఎల్ సంపత్ కుమార్ గురువారం తెలిపారు. అద్దంకి దర్శి ప్రధాన రహదారిలో బుధవారం రాత్రి తాళ్లూరు మండలం శివ రామపురం గ్రామానికి చెందిన బొమ్మినేని అనిల్ బాబును డ్రంకు అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించగా మద్యం సేవించినట్లు నిర్ధారణ కావడంతో అరెస్టు చేసి దర్శి కోర్టుకు హాజరు పరచగా దర్శి కోర్టు అతనికి ఐదు రోజులు పాటు జైలు శిక్ష 5 వేల రూపాయలు జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు.

మాజీ సర్పంచ్ సుబ్బులు మృతి

నివాళులర్పించిన మద్దిశెట్టి రవీంద్ర

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని శివరామపురం గ్రామ మాజీ సర్పంచ్ నిశంకం సుబ్బులు అనారోగ్య కారణంతో మృతి చెందారు. సుబ్బులు మరణిం చిన సమాచారం తెలుసుకున్న దర్శి శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరులు తాళ్లూరు మండల వైసిపి ఇన్చార్జ్ మద్దిశెట్టి రవీంద్ర శివరాంపురం గ్రామంలో పర్యటించి నిశంకం సుబ్బులు పార్థివ దేహం వద్ద పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు .సుబ్బులు కుమారుడు గ్రామ వైసిపి నాయకులు హనుమంతరావుకు ధైర్యంగా ఉండమని, ఇలాంటి పరిస్థితుల్లో గుండె నిబ్బరంతో ఉండాలని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మారం వెంకటరెడ్డి, దర్శి ఏఎంసీ మాజీ చైర్మన్ ఐ వేణుగోపాల్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఐ వెంకటేశ్వర్‌రెడ్డి, బెల్లంకొండ వారి పాలెం సర్పంచ్ పి సుమలత శ్రీకాంత్ రెడ్డి, మల్కాపురం సర్పంచ్ ఎస్.కె కాలేశా వలి, ఇతర వైసిపి నాయకులు, గ్రామ వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.